www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 10 నవంబర్ 2023

ఘనంగా యానిమేషన్ ఎగ్జిబిషన్ వేడుకలు

కడప అర్బన్ : డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో యానిమేషన్ ఎగ్జిబిషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా విసి ఆచార్య బి.ఆంజనేయప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇసి సురేంద్రనాథ్‌రెడ్డి హాజరై ఎమిలీ కోల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యూనివర్శిటీలో వైస్‌ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లు యానిమేషన్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ఈ యానిమేషన్ కోర్సును డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో ప్రవేశ పెట్టడం రాష్ట్ర విద్యార్థులకు వరమన్నారు. నేడు చిన్న వాణిజ్య ప్రకటనల నుంచి పెద్ద సినిమాల వరకు ప్రతి రంగంలో యానిమేషన్ ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఇసి సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ వీడియో గేమ్‌లు, నేటి చలన చిత్రాల వరకు, అద్భుతమైన కళారూపం ద్వారా ప్రపంచం గురించి మన దృక్పథం తరచుగా యానిమేషన్ రంగానికే సాధ్యపడుతుందన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.

పులివెందుల అభివృద్ధి దేశానికే ఆదర్శం

- ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి
- రూ.64.54 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

పులివెందులలో శిల్పారామాన్ని ప్రారంభిస్తున్న సిఎం జగన్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్/రూరల్/రాయచోటి/కడప/వేంపల్లె

అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా తీర్చిదిద్దిన పులివెందుల పట్టణాన్ని దేశానికే ఆదర్శనీయమని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం రాయచోటి, పులివెందుల, ఇడుపులపాయలలో పలు కార్యక్రమాలల్లో పాల్గొనే నిమిత్తం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో సిఎం జగన్ కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. మొదటి రోజు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో రూ.64.54 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుసాపనలు చేశారు. అంతకు ముందు అన్నమయ్య జిల్లా రాయచోటిలో శాసన మండలి డిప్యూటీ చైర్పర్సన్ జకియా ఖానం, మాజీ ఎంపిపి గౌస్ మహ్మద్ రఫీ కుటుంబాల వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 1.30 గంటలకు పులివెందులకు చేరుకున్నారు. భాకరాపురం వద్ద రూ.4.54 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయాన్ని ప్రారంభించారు. ఎపి కార్ల్‌లో రూ.9.96 కోట్లతో నిర్మించిన అగ్రికల్చర్ అండ్ హార్టికల్చర్ కాలేజీ, రూ.11 కోట్లతో నిర్మించిన స్టేట్ ఆఫ్ ఆర్ట్ సెంట్రల్ టెస్టింగ్ లాబొరేటరీ, రూ.14.04 కోట్లతో నిర్మించిన శిల్పారామంను ప్రారంభించారు. 60 కోట్లతో నిర్మించనున్న శ్రీ స్వామి నారాయణ గురుకుల పాఠశాలకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆదిత్య బిర్లా యూనిట్‌ను సందర్శించారు. కడప, అన్నమయ్య జిల్లాల కార్యక్రమాల్లో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు ఆదిమూలపు సురేష్, కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కడప, రాజంపేట ఎంపీలు వైఎస్.అవినాష్‌రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, సి.రామచంద్రయ్య, పి.రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, రఘురామిరెడ్డి, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, దాసరి సుధ, శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, ధారకనాథరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నవాజ్‌బాషా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, డిఐజి సెంథిల్ కుమార్, కలెక్టర్లు విజయ్‌రామరాజు, గిరీష, ఎస్‌పిలు సిద్ధార్థ్ కౌశల్, కృష్ణారావు, జెసిలు గణేష్ కుమార్, ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, పాడా ఒఎస్‌డి కృష్ణమోహన్‌రెడ్డి, ఆర్‌డిఒ మధుసూదన్, పులివెందుల పురపాలిక చైర్మన్, వైస్ చైర్మన్‌లు వరప్రసాద్, వైఎస్ మనో హర్‌రెడ్డి పాల్గొన్నారు. పులివెందులలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం సాయంత్రం 5.50 గంటలకు ఇడుపులపాయ ఎస్టేట్‌లో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి బస చేశారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులకు రావా లంటే భారీగా బారికేడు, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అడుగడుగునా ఆంక్షలు విధించారు.

సిఎంకు పెద్దరంగాపురం గ్రామస్తుల వినతి

పులివెందుల ప్రాంత అభివృద్ధి కోసం 2009లో భూములు ఇచ్చిన వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇవ్వడంతో కోట్లు విలువ చేసే సుమారు ఎపి కార్ల్‌కు 650 ఎకరాలను ఇచ్చామని, ఉద్యోగాలు ఇవ్వాలని పెద్దరంగాపురం గ్రామ ప్రజలు సిఎం జగన్‌కు వినతిపత్రం సమర్పించారు. నాటి హామీని అధికార యంత్రాంగం, ప్రజాప్రతి ప్రతినిధులు గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే భూములు ఇచ్చిన వారికి ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. సిఎం వెంటనే కలెక్టర్‌కు సమస్యను పరిష్కరించాలని సూచించారు.

ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

కడప వన్‌టౌన్‌లో అరెస్టయిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సిపిఎం, ఇతర ప్రజా సంఘాల నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం సమంజసం కాదని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్, అన్వేష్, దస్తగిరి రెడ్డి పేర్కొన్నారు. గురువారం కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముందస్తు అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రి వరదల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలు తెలుసుకోకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని వారన్నారు. కడప జిల్లాలో అనేక సమస్యలతో ప్రజానీకం అవస్థలు పడుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కరువు తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కరువు జిల్లాగా ప్రకటన చేయకపోవడం సరైంది కాదన్నారు. రైతు అనుకూల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికి ఆచరణలో మాత్రం రైతాంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారని వారన్నారు. ముఖ్యమంత్రి కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కడప నగరంలో శామీరియ మస్జిద్ వద్ద బుగ్గవంక మీద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రెండు సంవత్సరాలుగా రాజకీయపార్టీలు , ప్రజా సంఘాల నాయకులు అనేక సార్లు ఒత్తిడి తెచ్చినా పలితం శూన్యమని వారన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** సిఎం జగన్ పర్యటన సందర్భంగా డివైఎఫ్ఐ నాయకులను గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, శివనారాయణ, మల్లెల శ్రావణ్‌రెడ్డి, టిడిపి నాయకులు రమేష్‌రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు గోరిగనూరు సుధీకర్‌రెడ్డి ఉన్నారు. **ప్రొద్దుటూరు :** మున్సిపల్ కార్మిక సంఘం సాల్మన్‌కు, మరికొందరు నాయకులకు పోలీసులు ముందస్తు నోటీసులిచ్చారు. ఈ సందర్భంగా సాల్మన్ మాట్లాడతూ ముఖ్య మంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్మికులనందరినీ పర్మి నెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు మేరకు పనికితగ్గ వేతనం ఇవ్వాల న్నారు. చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వా లన్నారు. 60 ఏళు పూర్తి చేసుకున్నవారికి రూ.5లక్షలతోపాటు రూ.5వేలు పె న్షన్, వీటితోపాటు మిగతా డిమాండ్లను తీర్చాలని సాల్మన్ కోరారు. **కడప :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాల నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బందించడం సమంజసం కాదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టీఐ చైర్మన్ కోటపాటి లక్షుమయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిమండలం విజయ్ సుశీల్ కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కరువు తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కరువు జిల్లాగా ప్రకటన చేయకపోవడం సరైంది కాదన్నారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్‌టిఐ వైస్ చైర్మన్ అమిర్ బాష, యువజన కాంగ్రెస్ నాయకులు వినయ్.రాజు పాల్గొన్నారు.

జిబి కాలనీ వాసులకు మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి -పోరుమామిళ్ల

గుంటూరు బాపనయ్య కాలనీ వాసులకు వెంటనే మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం కాలనీ వాసులతో కలిసి ఎపి పంచాయతీ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ రంగసముద్రం గుంటూరు బాపనయ్య కాలనీలో రెవెన్యూ యంత్రాంగం అతి ఉత్సాహంతో దుర్మార్గంగా పేదల ఇళ్లు పగలగొట్టిందని వాపోయారు. 15 సంవత్సరాలుగా 200 పేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని చెప్పారు. స్థానికంగా పనులు లేక ఉపాధి కోసం పక్క జిల్లాలకు వలస వెళ్లారని చెప్పారు. ఇప్పటికే కొన్ని ఇళ్లకు కరెంట్ మీటర్లు కూడా ఉన్నాయని తెలిపారు. మంచినీటి కోసం ఎంపిడిఒ కార్యాలయంలో బోరు వేశారని, ఆ బోరు ద్వారా మంచినీటి సౌకర్యం ఉందన్నారు. పేదలు పనులకు వెళ్లిన సమయాలలో రెవెన్యూ సిబ్బంది దుర్మార్గంగా ఎవరికి తెలపకుండా నోటీసులు ఇవ్వకుండా వారి ఇళ్లను డోజర్‌తో పగలగొట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ. 50 లక్షల ఆస్తి నష్టపరిహారం కల్గిందన్నారు. అక్కడ ఉండే ప్రజలు ఓటర్లు కాదా వాళ్లకు ఓట్లు లేవా ప్రశ్నించారు. రంగసముద్రం పంచాయతీలో వేల ఎకరాలు టికెటి భూములుగా ఉన్నాయని, వాటిని కొందరు వెంచర్లు వేసి అప్పనంగా విక్రయించుకుంటున్నారని తెలిపారు. వాటిని పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం నిరుపేదలు రెండు సెంట్ల స్థలంలో ఇల్లు వేసుకొని జీవనం సాగిస్తుంటే వారిపై కక్షగట్టి కూలదీయడం దారుణమని చెప్పారు. వెంటనే ప్రభుత్వం జిబి నగర్ కాలనీ వాసులకు ఇల్లు కట్టించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఎం మండల కమిటీ సభ్యులు షేక్ గౌసియాబేగం, బీబీ, మేరీ, రవి, చిన్నయ్య రమణయ్య, మాబు, బాలగురయ్య, బాధితులు, కాలనీ వాససులు పాల్గొన్నారు.

నాగార్జునరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం

వెంటనే స్పందించిన నాగార్జునరెడ్డి పేదల ఇళ్లు కూల్చిన బాపనయ్య కాలనీని సందర్శించారు. 15 ఏళ్లుగా జీవనం సాగిస్తున్న పేదల ఇళ్లు కూల్చడం దారుణమని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారు. కాలనీకి తాగునీరు, విద్యుత్, వీధిలైట్లు, పైప్ లైన్ సదుపాయాన్ని ఏర్పాటు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఇష్టారాజ్యంగా స్టాఫ్ నర్సుల పోస్టింగ్స్!

ఉద్యోగుల దరఖాస్తుల స్వీకరణపై అభ్యంతరాలు

కలెక్టర్‌ను కలిసే యోచనలో దరఖాస్తుదారులు

నేడు 94 పోస్టులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో స్టాఫ్‌నర్స్ కౌన్సెలింగ్ ఇష్టారాజ్యంగా నడుస్తోంది. ప్రభుత్వం సెప్టెంబర్ చివరి వారంలో 94 పోస్టులను భర్తీ చేయాలని నోటిఫికేషన్ జారీ చేసింది. ఆర్‌డి కార్యాలయ అధికారులు 8,966 దరఖాస్తులు స్వీకరించారు. గతంలో ఫేక్ సర్టిఫికెట్ల బాగోతం వెలుగులోకి వచ్చిన నేపథ్య ంలో జాగ్రత్తగా దరఖాస్తులను పరిశీలించాల్సి ఉంది. అనంతరం మెరిట్, సీనియా రిటీల ఆధారంగా జాబితాను వెల్లడించాల్సి ఉంది. డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో కౌన్సిలింగ్ ఏర్పాట్లు చేశారు. ఆర్‌డి కార్యాలయ అధికారులు 2022లో నోటిఫికేషన్ నెంబర్-5లో ఎంపికైన వారి పేర్లను తాజా కౌన్సెలింగుకు ఎంపిక చేయకూడదనే నిబంధనను యథేచ్ఛగా ఉల్లంఘిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. 2022 నోటిఫికేషన్ ఖాళీల కౌన్సెల్సింగ్ పలు దఫాలుగా నడిచింది. 2023 జనవరి 17, 18వ తేదీల్లో 291 స్టాఫ్‌నర్స్ పోస్టులకు, అనంతర మాసా ల్లో మరో 331 స్టాఫ్‌నర్స్ పోస్టులకు కౌన్సెలింగ్ నిర్వహించిన సంగతి తెలిసిందే. సదరు కౌన్సెలిగుల్లో ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న సుమారు 25 మంది పేర్లు తాజా కౌన్సెలింగ్ జాబితాలో ఉంచినట్లు తెలిసింది. 2022 నోటిఫికేషన్ల నెంబర్-5లో ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న స్టాఫ్‌నర్స్‌ల పేర్లు, ఇతర వివరాలు రీజినల్ డైరెక్టర్ కార్యా లయంలో ఉన్నప్పటికీ వారి పేర్లను సెలెక్టెడ్ జాబితాలో చేర్చడంలో మతల బేమిటో తెలియడం లేదనే వాదన వినిపిస్తోంది. ఇటీవలే విధుల్లో చేరిన రీజినల్ డైరెక్టర్‌కు తెలియ దనుకోవడంలో అర్థం ఉంది. రీజినల్ డైరెక్టర్ కార్యాలయం అధికారులకు తెలియ దనుకో లేమనే వాదన వినిపిస్తోంది. దీనిపై పలువురు దరఖాస్తుదారులు ప్రశ్నిస్తే 2022 నోటిఫికేషన్‌లో ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న వారి పేర్లను తొలగిస్తామని హామీ నిచ్చినట్లు తెలిసింది.. ఆచరణలో ఉద్యోగాలు చేస్తున్న వారి పేర్లను తొలగి ంచక పోవడంతో దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది. దీనిపై దరఖా స్తుదా రులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. కౌన్సెలి ంగ్‌కు 10 రోజుల ముంగిట వేకెన్సీ, కౌన్సెలింగ్‌కు ఎంపికైన జాబితాలను నోటీస్ బోర్డు లో డిస్‌ప్లే చేయాల్సి ఉంది. దీనిపై రీజినల్ డైరెక్టర్, డిడిలను సంప్ర దించగా కౌన్సెలింగ్ రోజే కౌన్సెలింగ్ దగ్గర డిస్‌ప్లే చేస్తామని పేర్కొనడం గమనార్హం.

ఆస్పత్రిని ప్రారంభిస్తున్న దుర్గాప్రసాద్

జయాదిత్య న్యూరో కేర్ ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని ద్వారకా నగరంలోని శ్రీకృష్ణ దేవస్థానం ఎదురుగా ప్రముఖ వైద్యులు న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గణేష్ ఎల్లంపల్లి, రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భవ్యడాది ఆధ్వర్యంలో అత్యాధునిక వసతులతో, సుందరంగా నిర్మించిన జయాదిత్య న్యూరో కేర్‌ను గురువారం ప్రముఖ పారిశ్రామికవేత్త దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వసతులతో ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించాలని కోరారు. హాస్పిటల్ ప్రారంభోత్సవానికి నగర ప్రముఖులు నగర ప్రముఖుల డాక్టర్ సి. ఓబుల్ రెడ్డి, డాక్టర్ శ్రీలత, బ్లడ్ టు లివ్ వ్యవస్థాపకులు పవన్ కుమార్, డాక్టర్ దగ్గర రామకృష్ణారెడ్డి సురేంద్రబాబు శివారెడ్డి మస్తాన్ టింబర్, రాయచోటి టిడిపి నాయకులు ప్రసాద్ బాబు, బాలసుబ్రమణ్యం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కొవ్వూరు మస్తాన్ రాయల్ ప్రముఖులు పాల్గొన్నారు.

కేంద్ర సహకారంతోనే రాష్ట్రం ఆర్థికంగా మెరుగు

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి

కడప అర్బన్ : కేంద్ర సహకారంతోనే రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. ఎన్నికల్లో వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని కనీసం సొంత జిల్లాకు కూడా అమలు చేయలేకపోయారని విమర్శించారు. జిల్లాలో ఒకరోజు పర్యటనలో భాగంగా గురువారం ఆమె మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సి.ఎం రమేష్ నాయుడు, ఇతర పార్టీ నేతలతో కలిసి కడప నగర సమీపంలోని కొప్పర్తి పారిశ్రామికవాడలో డిక్షన్ సిసి కెమెరా పరిశ్రమను ఆమె సందర్శించారు. దిక్సన్ కంపెనీ ఏర్పాటు ఎలా జరిగింది, పరిశ్రమ నిర్వహణపై ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమలాపురం నియోజక వర్గం వల్లూరు మండలంలో కరువు కారణంగా దెబ్బతిన్న మినుము పంటను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ చొరవ వల్లే ఒక్క డిక్షన్ కంపెనీలో సుమారు 2400 మంది స్థానికులకు ఉపాధి దొరికిందని, రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఉపాధి అంశాల పట్ల శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

కడప అర్బన్ : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహించే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఎల్. ఉషారాణి ఉద్యోగులను ఆదేశించారు. గురువారం గ్రంథాలయ సంస్థ ఉద్యోగులతో సమావే శమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 56వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాల ముఖ్య ఉద్దేశం గ్రంథాలయాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడమే అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని తెలిపారు. సంపూర్ణ అక్షరాస్యత గురించి ప్రజలకు వివరించడం, గ్రంథాలయాలలో సభ్యత్వం పెంచడం వంటి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ నెల 14న జాతీయ జెండా ఎగురవేయడంతో వారోత్సవాలు ప్రారం భంతోపాటు, బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. 15న పుస్తక ప్రదర్శన, పుస్తకపఠనం ప్రాముఖ్యత గురించి పలువురు ప్రసంగిస్తారని తెలిపారు. 16న బహు బాషా కవి సమ్మేళనం, 17న గ్రంథాలయ ఉద్యమ నేతలు అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావును సంస్మరించుకుంటామని చెప్పారు. 18న పూరాతన నాణేముల ప్రదర్శన, 19న మహిళా దినోత్సవం, బహుమతుల ప్రధానోత్సవం ఉంటాయని పేర్కొన్నారు. 20న ముగింపు ఉత్సవం, డిజిటల్ గ్రంథాలయాల పై విద్యార్థులకు సామూహిక స్వీయ పఠనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు, డ్రాయింగ్, క్విజ్, చెస్ వివిధ రకాల పోటీలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. వారోత్సవాలు విజయవంతం కావడానికి ఉద్యోగులు అందరు కృషి చేయాలని కోరారు. స్థానికంగా ఉన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు అయ్యేలా చూడాలని కోరారు.

కెఎస్ఆర్ఎంలో వాలీబాల్ ఎంపికలు

వాలీబాల్ పోటీలకు ఎంపికైన కెఎస్ఆర్ఎం విద్యార్థులు

ప్రజాశక్తి- కడప అర్బన్

కెఎస్‌అర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల ఫిజికల్ విభాగం వారి ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి ఈ నెల 9న కెఎస్ ఆర్ఎం స్పోర్ట్స్ అరెనా క్రీడా మైదానంలో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం అనంతపురం సెక్రెటరీ స్పోర్ట్స్, కౌన్సిల్ జోజి రెడ్డి సమక్షంలో సౌత్ జోన్ మెన్, ఉమెన్ వాలీ బాల్ ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జోజీరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని, జాతీయ స్థాయిలో రాణించాలని ఎంపికైన జట్లను అభినందించారు. అనంతరం కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ తమ కళాశాలలో విశ్వ విద్యాలయం స్థాయిలో వాలీ బాల్ ఎంపికలు నిర్వహించటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపికైన మెన్,ఉమెన్ జట్లకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి,ఫిజికల్ డైరెక్టర్ నారాయణ, వంశీ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి

ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ప్రజాశక్తి - కడప

దేశవ్యాప్తంగా ఎటువంటి రుసుం లేకుండా న్యాయ సేవలను అందించడమే న్యాయ సేవల దినోత్సవం ముఖ్య లక్ష్యం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. ప్రదీప్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో 'న్యాయ సేవల దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టులోని న్యాయ సేవాసదన్ భవన్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ సేవల దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. మహిళలు, వికలాంగులు , షెడ్యూల్ తెగలు , పిల్లలు, షెడ్యూల్ కులాలు, మానవ అక్రమ రవాణా బాధితులు అలాగే ప్రకృతి వైపరీత్యాల బాధితులైన బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందిస్తున్నామని తెలిపారు. అనంతరం కడప కోర్టు ఆవరణం నుంచి కోటిరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి.గీతా, నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దీన బాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కం చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎస్.కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.ప్రసూన, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.భార్గవి, ఎక్సైజ్ కోర్టు జడ్జి జై. హేమ స్రవంతి, బార్ ప్రెసిడెంట్ జి.వి. రాఘవరెడ్డి, ప్యానల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ఒంటిమిట్ట : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గర్భిణులకు గురువారం గైనకాలజిస్ట్ శిరీష ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ఏడో నెల నుంచి మంచి పౌష్టికాహారం తీసుకోవాన్నారు. 15 రోజులకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. తొమ్మిది నెలల్లో ప్రతి వారమూ వైద్య పరీక్షలు చేయించుకొని తొమ్మిది పాయింట్లు రక్తం ఉండేటట్లు చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

విద్యార్థి అభిరామ్‌కు అభినందనలు

అభిరామ్‌ను అభినందిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - కడప

జాతీయ స్థాయి ఎన్‌సిసి క్యాంపులో అద్భుత ప్రతిభ కనబరచి ఒక బంగారు, రెండు రజిత పతకాలను సాధించిన కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో తృతీయ సంవ త్సరం బిఎ చదువుతున్న విద్యార్థి అభిరామ్‌ను గురువారం కళాశాల ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఆర్. నీలయ్య, ఎన్‌సిసి అధికారులు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అభినందించి సర్టిఫికెట్ బహుకరించారు. కార్యక్రమంలో మహేష్, కళాశాల ఉప ప్రధాన ఆచార్యులు రమేష్, కేడెట్లు పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కడప అర్బన్ : ప్రభుత్వం ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎపిఎస్‌ఆర్‌టిసిఎంప్లాయిస్ యూనియన్ నాన్ ఆపరేషన్ రీజనల్ అధ్యక్షులు కె. రంగనాథరెడ్డి, రీజినల్ కార్యదర్శి ఎస్. అంకిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జోనల్ వర్కుషాప్ ఎదుట ఎర్ర బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి నరసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, జోనల్ ఉపాధ్యక్షులు నారాయణ, మూడు యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, కాంప్లెక్స్ లో పనిచేస్తున్న కార్మికులు హాజరై మాట్లాడారు. రద్దు చేసిన స్టాఫ్ బస్సును తిరిగి పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. క్యాంటిన్ లో నాణ్యమైన భోజనం, సమయానికి టీ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి

పోరుమామిళ్ల : టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎన్నికల పరిశీలకుడు రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రోషన్న ఆధ్వర్యంలో మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేసేలా యత్నించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నగిరి భైరవప్రసాద్, సీనియర్ నాయకుడు రామసుబ్బారావు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, సీతా వెంకటసుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు మస్తాన్, చెరుకూరి రవి, రంగసముద్రం సుబ్బారావు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

డ్రెయినేజీ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చెన్నూరు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కొత్త రోడ్డు నుంచి సాంబరాజు ఇంటి వరకు రూ. 28.50 లక్షలతో నిర్మించబోయే డ్రెయినేజీనికి సికెదిన్నె జడ్‌పిటిసి నరేన్ రామాంజులరెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని రకాల వసతులు కల్పిం చేందుకు నిధులు మంజూరు చేస్తు న్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో లక్షలాది రూపాయలు పెట్టి సిమెంట్ రోడ్డు వేశారని చెప్పారు. ప్రజల సహకారంతో డ్రెయినేజీ పనులు త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్ర మంలో ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, అల్లి శ్రీరామ్ మూర్తి, సర్పంచ్ కల్యాణ్, ఎస్.పి నారాయణరెడ్డి, దిలీప్‌కుమార్‌రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, రఘురాంరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

కలసపాడు : మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. ధర్మకోల్, పేపర్ ప్లేట్స్‌తో వివిధ రకాల ఆకృతులను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు చిత్తా ప్రభావతి మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారిలో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశామన్నారు. పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా వరకుమారి, కుమారి, రమేష్, ప్రసాద్ రావు, కొమలమేరి పాల్గొన్నారు.

రైతులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత


ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎఒ సాయిజ్యోతి

ప్రజాశక్తి - వల్లూరు

మండల కేంద్రంలోని లేబాక రైతు భరోసా కేంద్రంలో పంట నమోదు ధ్రువీ కరణ పత్రాలను రైతులకు మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి గురువారం అందజేశారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు రైతులకు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఇ-పంట నమోదు ధ్రువీ కరణ పత్రలు ఇస్తున్నారని చెప్పారు. 2023 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు ఇ - క్రాఫ్ నమోదు చేసుకున్న రైతులు రైతు భరోసా కేంద్రాల నుంచి సంప్రదించి తీసుకోవాలని తెలిపారు. ఆర్‌బికె సిబ్బంది కూడా తమ పరిధిలో ఇ-క్రాఫ్ చేసుకున్నటువంటి రైతులకు తప్పనిసరిగా నమోదు పత్రాన్ని అంద జేయాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సుబ్బ నరసయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు దొరబాబు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు శ్రీచైతన్య విద్యార్థి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు శ్రీచైతన్య పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి చెప్పారు. గురు వారం ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థి భరద్వాజను చక్రపాణి రెడ్డి అభినందించారు. ఈనెల 4న జరిగిన జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో భరద్వాజ ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని వివరించారు. చిత్తూరు జిల్లా బంగా రుపాళెంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి

సౌత్‌జోన్ ఖోఖో పోటీలకు నాగధరణి

ప్రజాశక్తి - చాపాడు

ప్రొద్దుటూరు ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన జెఎన్‌టియుఎ ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో పోటీల్లో స్థానిక చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల బిటెక్ ద్వితీయ సంవత్సరం సిఎస్ఇ విభాగానికి చెందిన విద్యార్థిని యస్.నాగధరణి అత్యంత ప్రతిభ కనబరిచిందని ప్రిన్సిపల్ శ్రీనువాసులరెడ్డి తెలిపారు. ఆమె సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడులో జరిగే సౌత్ జోన్ ఖోఖో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు చూపుతున్న ప్రతిభ పట్ల కళాశాల చైర్మన్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు, అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

భగవద్గీతను ఆచరిస్తే సుఖం, ప్రశాంతత

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రతి మనిషి తన జీవితంలో ఆనందాన్ని, సుఖాన్ని, ప్రశాంతతను కోరుకుంటాడని అది భగవద్గీతను అర్థం చేసుకొని ఆచరించినా సాధ్యమని స్వామినీ శివ దర్శనానంద సరస్వతీ మాతాజీ అన్నారు. స్థానిక శాస్త్రీనగర్‌లో గురువారం జిల్లాస్థాయి భగవద్గీత పఠన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించే జ్ఞానాన్ని శ్రీకృష్ణుడు భగవద్గీతలో బోధించాడన్నారు. ప్రతి ఒక్కరూ బాల్యం నుంచే భగవద్గీతను తెలుసుకొని ఆచరించాలని, అదే వారి బంగారు భవిష్యత్తుకు బాటలేస్తుందన్నారు. సమన్వయకర్త పల్లేటి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం 16 మంది పిల్లలకు భగవద్గీత జిల్లాస్థాయి పఠనపోటీలు నిర్వహించామన్నారు. 4వ అధ్యాయంలోని శ్లోకాలతో పోటీలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో రాయలసీమ స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని, అవకాశాన్ని బట్టి రాష్ట్రస్థాయిలో కూడా పోటీలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తామన్నారు. విశ్రాంత తెలుగు పండిట్ సుబ్బారెడ్డి, విశ్రాంత అధ్యాపకులు పల్లా లక్ష్మినరసింహులు, తితిదే ధర్మ ప్రచార సమితి సభ్యులు, విశ్రాంత తెలుగు పండిట్ రామమునిరెడ్డి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

శ్లోకాలను ఆలపిస్తున్న విద్యార్థిని

ఎస్‌టియు నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - దువ్వూరు

ఎస్‌టియు దువ్వూరు మండల నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్షులుగా పి. ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులుగా పి.మహమ్మద్ జాన్, ప్రధాన కార్యదర్శిగా పి.నాగరాజు, ఆర్థిక కార్యదర్శిగా పి.అం జాద్ హుస్సేన్ ఎన్నిక య్యారు. జిల్లా కౌన్సిలర్లుగా సి.వీరారెడ్డి, ఎమ్. వెంకటేశ్వర బాబు, జివిఎస్ నాగేంద్ర, ఎస్.జగన్నాథరావ్, పట్నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షులు పి.ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ ఎన్నిక మైదుకూరు ఎంఇఒ కార్యాలయంలో నిర్వహించారు. మైదుకూరు రీజియన్ కన్వీనర్ బికె సురేష్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, పాలకొండయ్య, రాజ్‌కుమార్, బాబు, సురేంద్ర, భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

పి.ఈశ్వరయ్య, పి.నాగరాజు, పి.అంజాద్‌హుస్సేన్

ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయం

ప్రజాశక్తి - వేంపల్లె

2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి అన్నారు. టిడిపి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు గురువారం మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో కత్తులూరు, మిట్టపల్లె గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు, గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, డక్కా రమేష్, వీరభద్ర, మహమ్మద్ ఇనాయతుల్లా, రామగంగిరెడ్డి, కత్తులూరు మల్లికార్జున, కృష్ణారెడ్డి, బాలస్వామిరెడ్డి, రామిరెడ్డిపల్లి జగన్నాథరెడ్డి, నిమ్మకాయల దర్బార్, చంటి, మడకా శ్రీనివాసులు, మేదర రవి, ఆది, గంగ, విష్ణు, నందిపల్లి శ్రీరామ్‌రెడ్డి, గోటూరు నాగభూషణం పాల్గొన్నారు

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రవీణ్ తండ్రిని వేధించడం తగదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

టిడిపి ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి ఏ మాత్రం సంబంధం లేని కేసు పెట్టి, అతని తండ్రిని వేధించడం తగదని ఆ పార్టీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ప్రశ్నించారు. పట్టణంలోని ఉక్కు ప్రవీణ్ స్వగృహంలో ప్రవీణ్ తండ్రి ప్రతాపరెడ్డిని గురువారం రెడ్యం పరామర్శించారు. అనంతరం జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రవీణ్ కుటుంబానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అక్రమ కేసుపై న్యాయపోరాటం చేస్తామని, ప్రవీణ్‌పై అక్రమ కేసు పెట్టిన, వారి తండ్రి ప్రతాపరెడ్డిని అరెస్టు చేసిన పోలీసు అధికారులకు చర్యలు తప్పవని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు.

అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - ముద్దనూరు

టిఎక్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కీర్తికర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని కోడిగాండ్లపల్లె సమీపంలో ఉన్న ఏసు కరుణాలయం అనాథాశ్రమంలో గురువారం వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మదన్ మోహన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఖదీర్ బాషా, నిర్వాహకులు ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ చేస్తున్న శ్రీధర్‌రెడ్డి

మురుగు కాలువల్లా వీధులు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం, గొల్లపల్లె వార్డుల్లో మురుగు కాలువల్లేక రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. రోడ్లపైనే మురుగు నీరు పారుతోంది. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోకి ఈ గ్రామాలను 2012లో చేర్చారు. మున్సిపాలిటీ ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయినప్పటికీ కనీస అవసరాలను తీర్చే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవు. వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు నానా అవస్థలు పడుతూ ప్రయాణించాల్సిన పరిస్థితి. ఆయా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు ఏర్పాటు అయినప్పటికీ మురుగు కాలువలు లేవు. మురుగునీరు పూర్తిగా రోడ్లపై నిలుస్తోంది. దోమలు వృద్ధి చెందుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత పాలకమండలి సమయంలో మున్సిపాలిటీకి రూ.9 కోట్లు నిధులు మంజూరయ్యాయి. అయినప్పటికీ వాటిని సద్వినియోగం చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమైనట్లు ఆరోపణలున్నాయి. రూ 3.5 కోట్లు మాత్రమే వెచ్చించి సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను కూడా సరైన రీతిలో వినియోగించని పరిస్థితుల్లో మున్సిపాలిటీ ఉందని పలువురు విమర్శిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డులు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడంలో విఫలం కావడంతో అభివృద్ధి పనులు చాలావరకూ కుంటుపడ్డాయి. అలాగే గతంలో అధికారంలో ఉన్న పాలకవర్గం కూడా డ్రయినేజీల ఏర్పాటుకు చొరవ చూపకపోవడంతో నేటికీ రోడ్లపైనే మురుగునీరు దర్శనమిస్తుంది. ఆ తర్వాత రెండేళ్లుగా మున్సిపాలిటీ ఎన్నికలు జరగకపోవడంతో అధికారుల పాలనలో అభివృద్ధి పనులు జరిగాయి. ప్రస్తుతం వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన పాలకమండలి ఏర్పడినప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా అధికారులు, కౌన్సిలర్లు స్పందించి మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో డ్రయినేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గొల్లపల్లిలో రోడ్డుపై నిలిచిన మురుగునీరు

ప్రజల చెంతకే ప్రభుత్వ పథకాలు

- సింగిల్ విండో డైరెక్టర్ సిరియపు శివారెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల చెంతకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని సింగిల్ విండో డైరెక్టర్, వైసిపి నాయకులు వేల్పుచెర్ల సిరియపురెడ్డి శివారెడ్డి అన్నారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జగనన్న ప్రజల ఆర్థికాభివృద్ధికి దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాలు అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలి చారన్నారు. ప్రతి ఒక్కరికి లబ్ధి కలిగేలా కుల మతాలకు, పార్టీలకు అతీతంగా పారదర్శక పరి పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రయోజనం, ప్రజల ఆర్థికాభివృద్ధికి నిత్యం పాటు పడుతున్నారన్నారు. వైసి పి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని జగన్ రుజువు చేశార న్నారు. సిఎం, ఎంపీ అవినాష్‌రెడ్డి సహాయ సహకారాలతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నియోజకవర్గంలోని మండలాల్లో పర్య టిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉం టున్నారని తెలిపారు. ప్రజల సమస్యల పరి ష్కారానికి పాటు పడు తున్నారన్నారు. వేల్పుచెర్ల గ్రామ పంచాయతీలోని ప్రజలకు అవసరమైన సౌక ర్యాలు కల్పించి ఆదర్శ పంచాయతీగా తీర్చి దిద్దుతానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను చేరువ చేస్తానన్నారు. పార్టీ అబి. వృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి అధి కారంలోకి వచ్చేందుకు పాటు పడ తానన్నారు. ప్రజలు తమ విలువైన ఓటును వైసిపికి వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని శివారెడ్డి కోరారు.

సమన్వయంతో పనిచేయాలి : సిడిపిఒ

మాట్లాడుతున్న సిడిపిఒ అరుణకుమారి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు కలిసి సమన్వయంతో పనిచేయాలని సిడిపిఒ అరుణకుమారి సూచించారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ మాతృ శిశుమరణాలు, పోషకాహార లోపం లేని సమాజం కోసం పని చేయాలన్నారు. సమయానికి వ్యాధి నిరోధక టీకాలను ఇప్పించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, యుక్త వయసు అమ్మాయిల్లో రక్తహీనత లేకుండా చూడాలని తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ శోభారాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సూపర్ వైజర్ ఈశ్వరి మాట్లాడుతూ అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. సూపర్‌వైజర్ బిఎ వరప్రసాద్ మాట్లాడుతూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, దోమల నివారణ చర్యలపై, గ్రామ ఆరోగ్య పారిశుధ్య పోషకాహార కమిటీ సమావేశాల రోజున ప్రజలను చైతన్య పరచాలని కోరారు.

తరచూ పైప్‌లైన్‌కు మరమ్మతులు

రోడ్డుపై పారుతున్న నీరు - అసౌకర్యానికి గురవుతున్న ప్రజలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఫ్లోరైడ్ రహిత మంచినీటిని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన పైపులైన్ తరచూ మరమ్మతులకు గురవుతోంది. ఈ సమస్య వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పులివెందుల నియోజకవర్గంలోని లింగాల, సింహాద్రిపురం, తొండూరు, పులివెందుల మండలాల్లోని 110 గ్రామాలకు ఫ్లోరైడ్ రహిత మంచినీటిని అందించాలని 1992లో ఈ పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. అయితే ప్రారంభంలో పూర్తిస్థాయి గ్రామాలకు నీటి సరఫరా జరిగేది. ఇటీవల కాలంలో పైపులెన్ తరచూ పాడవుతూ.. కొన్ని గ్రామాలకు నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడుతోంది. మండలంలోని బి దినంచర్ల వద్ద అనేకమార్లు పైపులైన్ పగిలిపోవడం ఆర్‌డబ్ల్యుఎస్ కాంట్రాక్టర్ తమ సిబ్బందిచే మరమ్మతులు చేయిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి కొత్త పైపులైన్ ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పగిలిన పైప్‌లైన్ నుంచి రోడ్డుపై పారుతున్న నీరు

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు

11న విశ్వరూప మహాసభ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఈనెల 11న హైదరబాద్‌లో కృష్ణమాదిగ తలపెట్టిన విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు కోరారు. స్థానిక ప్రొద్దుటూరు ఎర్రన్న కొట్టాల వీధిలోని ఓం శాంతి వద్ద వారి ఆధ్వర్యంలో గురువారం చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఇల్లూరి శివశంకర్ మాదిగ, గడ్డం నరసింహులు మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27 ఏళ్ల అహర్నిశలు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేశామన్నారు. హైదరాబాద్ సభకు ముఖ్య అతిథులుగా ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నారన్నారు. ఈ సభలో మోడీ ఎస్‌సి వర్గీకరణపై తీర్మానం చేస్తారని ఆశతో ఎదురుచూస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు శ్రీను మాదిగ, రమేష్ మాదిగ, పుల్లయ్య మాదిగ, రంగా మాదిగ, రమణ మాదిగ సుబ్బరాయుడు, లాయర్ల సంఘం నాయకుడు ఓబులేష్ కత్తి సంఘీభావంగా శేఖర్ ఆచారి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికెళ్లి అభివృద్ధిని వివరించాలి

ప్రజాశక్తి - చాపాడు

ప్రతి ఇంటికెళ్లి వైసిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని వివరించాలని ఎంపిపి టి.లక్షుమయ్య కోరారు. మండల పరిధిలోని బద్రిపల్లె గ్రామంలో గురువారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని సచివాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి లక్షుమయ్య, మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, గృహసారథుల మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99శాతం అమలుచేశారన్నారు. బద్రిపల్లె సచివాలయ పరిధిలో అభివృద్ధి, సంక్షేమానికి రూ.22కోట్లు వినియోగించారని తెలిపారు. సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు సమన్వయంతో జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఈఓపీఆర్డీ రాధాకీష్ణవేణి, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు ఓబుళరెడ్డి, ప్రకాష్, వైసిపి నాయకులు రామసుబ్బారెడ్డి, ఓబుళరెడ్డి, విశ్వనాధపురం సర్పంచ్ నారాయణరెడ్డి, డీలర్ చంద్ర, పుల్లయ్య, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి టి.లక్షుమయ్య

వివాదాస్పదంగా కాలువపై నిర్మాణం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని చియ్యపాడు గ్రామంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థాన ఆవరణలో కెసి కాలువపై గతంలో పాల సేకరణ కేంద్రానికి ఏర్పాటు చేసిన గోడలు ప్రస్తుతం వివాదాస్పదంగా మారాయి. గత వారంలో చాపాడులో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎం నిరంజన్‌రెడ్డి దేవస్థానానికి అడ్డుగా ఉన్న గోడలను తొలగించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన తహశీల్దార్ యామిని రెవెన్యూ, కెసి కెనాల్ సిబ్బందిని పరిశీలనకు పంపారు. కొలతలు వేసి దేవస్థాన స్థలంలో కట్టడం ఉందని నిర్ధారించారు. అయితే గ్రామానికి చెందిన ఎస్ఆర్ శివరామలక్ష్మిరెడ్డి కట్టడం తనకు సంబంధించిన స్థలంలో ఉందని అందుకు సంబంధించిన రికార్డులు అందుబాటులో ఉన్నాయని అధికారులకు చూపించారు. కార్యాలయంలోని రికార్డులలో శివారెడ్డి చూపుతున్న పత్రాలను సరిచూసుకొని తదుపరి చర్యలు చేపడతామని రెవిన్యూ సిబ్బంది తెలిపారు.

సమస్యాత్మకంగా పాత భవనం

ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని ఆ పార్టీ నాయకులు తెలిపారు. మండల పరిధిలోని నాగసానిపల్లె గ్రామంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్స్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా, ఎంపిపి అబూబకర్ సిద్దిక్, అగ్రహారం సహకార సంఘం అధ్యక్షులు పివి రాఘవరెడ్డి, కొత్తపేట గోపాల్‌రెడ్డి, ఆంజనేయ కొట్టాలు సర్పంచ్ పెద్దిరెడ్డి, మండల పరిషత్ కో-ఆప్షన్స్ సభ్యులు మున్వర్ హుస్సేన్, వైసిపి మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పార్టీ జెండాను ఎగరవేశారు.

ముద్దనూరు : మండలంలోని నల్లబల్లె గ్రామ సచివాలయంలో గురువారం మండల సచివాలయాల కన్వీనర్ సుమంత్ యాదవ్, సర్పంచ్ గుగ్గుళ్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే సీఎంగా ఎందుకు అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి, మాజీ ఎంపిపి ముని రాజారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కడప జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గురప్ప, మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు రామారెడ్డి, ఎంపిటిసి చలమారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ శివారెడ్డి, మదన్ మోహన్‌రెడ్డి, ముద్దనూరు ఎంపిటిసి జెడి ఇంద్రాణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి జెండాను ఎగురవేస్తున్న నాయకులు

నేడు 'మా నమ్మకం నువ్వే జగనన్న'

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం సర్పంచ్ బోనం సరళ ఆధ్వర్యంలో సచివాలయం-2కు సంబంధించి మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసింహులు తెలిపారు. 14న సచివాలయం-1లో నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొని విజయవంతం చేయాలని కార్యదర్శి కోరారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - వేంపల్లె

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పాఠకులు, విద్యార్థులు విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి వనజాకుమారి కోరారు. ఆ మేరకు గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14నుండి 20 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం చిత్రలేఖనం, మ్యూజికల్ చేర్స్, లెమన్ స్పూన్, చదరంగం, సెమినార్లు, పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ఉద్యమ నాయకుల గురించి పోటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలని ఆమె కోరారు.

దువ్వూరు : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ఉద్యమ నాయకుల స్మరణ, సెమినార్లు వంటి పలు కార్యక్రమాలు ఉంటాయన్నారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తామన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

పిహెచ్‌సి సేవలను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ సూచించారు. స్థానిక పిహెచ్‌సిలో గురువారం గర్భిణులకు పిఎంఎస్‌ఎస్‌కె పథకంలో భాగంగా 67 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పిహెచ్‌సిలో అన్నిరకాల వసతులు ఏర్పాటు చేసిందన్నారు. ఆసుపత్రి ప్రసవాలను పెంచేందుకు ఎఎన్ఎంలు, ఆశాలు కృషి చేయాలన్నారు. పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకుంటూ రక్తహీనత లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. క్రమం తప్పకుండా అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం పొందాలన్నారు. వైద్యులతో పరీక్షలు చేయించుకోవాలన్నారు. గర్భిణులకు విశ్వనాథపురం గ్రామానికి చెందిన ఇరగంరెడ్డి కార్తిక్‌రెడ్డి అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీవాణి, గైనకాలజిస్ట్ జ్యోతి, సిహెచ్ఒ మహాదేవ యాదవ్, ఎఎన్ఎం జాస్లిన్, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యాధికారి రాజేష్‌కుమార్

నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయడమే లక్ష్యం

- జూనియర్ సివిల్ కోర్టు జడ్జి భార్గవి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పేద, ధనిక అనే తేడా లేకుండా నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయడమే లక్ష్యంగా న్యాయశాఖ పనిచేస్తుందని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి భార్గవి పేర్కొన్నారు. గురువారం జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు నుంచి న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రొద్దుటూరు రోడ్డులోని ప్రధాన రహదారి గుండా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి భార్గవి మాట్లాడుతూ కక్షిదారుల మాటలు, వారి సాక్షాలను విచారించి నిజమైన కక్షిదారులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. వారంలో ప్రతి శనివారం నిర్వహించే లోక్ అదాలత్ ద్వారా ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కేసులు విచారించి, రాజీ పద్ధతిలో వాటిని పరిష్క రిస్తున్నామన్నారు. దాదాపు ప్రజల మధ్య ఎలాంటి గొడవలు లేకుండా స్నేహ భావాన్ని పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు. డిసెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులు ప్రతి ఒక్కరూ పాల్గొని తమ కేసులు పరిష్కరించుకోవాలని జడ్జి భార్గవి సూచించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీలో జడ్జి, న్యాయవాదులు

యథావిధిగా రైళ్లు ఆపాలి

ప్రజాశక్తి - కొండాపురం

బ్రిటిష్ కాలం నుంచి కొండాపురం రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని రకాల రైళ్లు ఆపేవారని, దాన్ని కొనసాగించాలని టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి గోరుశెట్టి బాబు కోరారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం దక్షిణమధ్య రైల్వే డివిజనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్‌కు వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనాకాలం నుండి రైళ్లు ఆపడం నిలిపేశారని, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి, ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. దీనిపై పలుమార్లు రైల్వే అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. ప్రజల ఫిర్యాదుల మేరకు ఆరు నెలల నుండి రెండు రైళ్లు మాత్రమే ఆపుతున్నారని తెలిపారు. పూర్తిస్థాయిలో నిలపాలన్నారు. ఇందుకు ఆయన స్పందిస్తూ రైల్వే అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బాబు తెలిపారు.

వినతిపత్రం అందిస్తున్న గోరుశెట్టి బాబు